క్లుప్తంగా

9న అదాలత్



ఎస్ఎస్ తాడ్వాయి: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ కక్షిదారులకు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. లోక్ అదాలత్ ద్వారా త్వరగా కేసులు పరిష్కారమవుతాయన్నారు. క్రిమినల్, సివిల్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాలు, యాక్సిడెంట్, చిట్‌ఫండ్, ట్రాఫిక్ ఈ-చాలన్, ఇతర కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

మహిళలకు వైద్యపరీక్షలు



వెంకటాపురం (కె) : మండలంలోని ఎదిర ఆరోగ్య కేంద్రంలో మహిళలకు మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భవ్యశ్రీ వివరాలు వెల్లడించారు. 88 మందికి పరీక్షలు నిర్వహించి వారి నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. సదరు రక్త నమూనాలను పరీక్షల కోసం ములుగు ఏరియా ఆస్పత్రికి పంపినట్లు చెప్పారు. అనంతరం వైద్యశాలలో ఆశ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



మంగపేట : మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన డోలి సమ్మయ్య (టైలర్) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో సోమవారం మృతి చెందగా బాధిత కుటుంబానికి స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో రూ.23 వేల ఆర్థికసాయం అందించారు. తొలుత సంఘం అధ్యక్షుడు వేమ సురేష్, ప్రధాన కార్యదర్శి జగదాభి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయండి



కాటారం: మండల కేంద్రంలో నిర్మించిన వైటీసీ(యూత్ ట్రెనింగ్ సెంటర్)లో నిరుద్యోగ యువతకు నిత్యం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం వైటీసీలో ఐటీడీఏ ఏటూరునాగారం అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి వసంతరావుకు వినతిపత్రం సమర్పించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి రంగాల్లో శిక్షణ కల్పించాలనే లక్ష్యంతో వైటీసీని నిర్మించడం జరిగిందని కానీ ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో నిరుపయోగంగా మారిపోతుందని పేర్కొన్నారు. కోట్ల రూపాయలతో నిర్మించిన వైటీసీ భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని ఏపీఓ దృష్టికి తీసుకెళ్లారు. నిరుద్యోగ యువతకు ఉపాధి రంగాల్లో నైపుణ్యం పెంపొందించేలా నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు పసుల రాజమౌళి, కొట్టె జనార్దన్, కొట్టె శ్రీహరి, చీమల రాజు, రూపేశ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

మహదేవపూర్: మావోయస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం కిష్టరావుపేట గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందుతుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు సుభాష్ కాలనీ, రాంనగర్ అంగన్‌వాడీ సెంటర్లో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ హాజరై పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ, ఉమామహేశ్వరి తదిరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: హెచ్‌ఎంను సన్మానిస్తున్న విద్యార్థినులు



ఎంఈఓ సురేందర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ములుగు రూరల్: చల్వాయి జిల్లా పరిషత్ పాఠశాలలో..



ఘనంగా గురుపూజోత్సవం

ఏటూరునాగారం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం సర్వపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని గురుపూజోత్సవం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ సురేందర్ హాజరై మాట్లాడారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా చేసిన సేవలను విద్యార్థులు స్మరించుకోవాలన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొర్ర రాజన్న, సుమన్, హజీమా రానీ, పల్లె నాగరాజు, సుభాష్, రాజేష్, అశోక్, రవి, మాదురి, అనురాధ, భాగ్యవతి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో..

మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలికలకు సరఫరా చేసిన నైట్ డ్రెస్‌లు, గ్లాస్, బౌల్స్, కాపి రైటింగ్ బుక్స్, స్టేషనరీ, జీకే బుక్స్‌ను హెచ్‌ఎం రేవతి, హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత అందజేశారు. అనంతరం హెచ్‌ఎంను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండ చెంచయ్య, ఉషారాణి, స్రవంతి, అరుణ, శ్యామలత, నిర్మల, అర్చన, తులసి, సాంబయ్య పాల్గొన్నారు.

నార్త్ స్కూల్‌లో ..

మండల కేంద్రంలోని నార్త్ స్కూల్‌లో గురుపూజోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ లొటపెటల రాజేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజు, టీచర్స్ రాంబాబు, సారంగపాణి, జయ పాల్గొన్నారు.



మంగపేట: ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ వీరస్వామి

కన్నాయిగూడెం: మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ నాగారం పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి భావి భారత పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయుడే అన్నారు.

ములుగు రూరల్: భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మొగులూరి రమేష్, ప్రసాద్, సమ్మయ్య, మల్లయ్య, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్, వెంకటరమణమూర్తి, శ్రీదేవి, దీప్తి, కిషోర్‌బాబు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ లకావత్ రాజేష్‌కుమార్ ఆధ్వరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ బైరి వీరస్వామి హాజరై ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాయప్ప, వెంకటరమణ, నరసింహ, వెంటకేశ్వర్లు, అనంతరావు, జెరుషారాణి, రజిని, లక్ష్మణ్, హరినాథ్, సత్యనారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



వాజేడు: ఉన్నత పాఠశాలలో..



వాజేడులో..



కన్నాయిగూడెం: గిరిజన పాఠశాలలో..



ఏటూరునాగారం: నార్త్‌స్కూల్‌లో టీచర్‌ను సన్మానిస్తున్న ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ రాజేష్

ఎస్సీ వర్గీకరణలో బీజేపీ నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పీరయ్య

ఎస్ఎస్ తాడ్వాయి : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య విమర్శించారు. మండలంలోని మేడారంలో ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ ప్రశాంత్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి పీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఈనెల 18 నుంచి 22 వరకు చివరి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న క్రమంలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ కోకన్వీనర్ శంకర్, సమన్వయ కర్త నెమలి నర్సయ్య, జిల్లా కన్వీనర్ కరుణాకర్, కళా మండలి జిల్లా ఇన్‌చార్జ్ రమేష్, ములుగు జిల్లా ఇన్‌చార్జ్ గజ్జెల ప్రసాద్, నాయకులు రాంబాబు, సంపత్, రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన వావిలాల జనార్దన్‌ను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్‌రెడ్డి నియమిస్తూ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. తనపై ఉన్న నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు సమర్థవంతంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ, గండెపల్లి సత్యం, జనార్దన్, రాంబాబు, కృష్ణాకర్, సంతోష్, హరిబాబు, శ్రీను, సంపత్, రఘు, రాజశేఖర్, సురేందర్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కన్నాయిగూడెం: అవార్డు అందుకుంటున్న నర్సింహారావు



వెంకటాపురం(కె)లో..



వెంకటాపురం(ఎం): ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఉప్పేడు పాఠశాలకు చెందిన రమాదేవి, మంగవాయి పాఠశాలకు చెందిన రామారావు, దానవాయిపేట పాఠశాలకు చెందిన పీర్ల కృష్ణబాబు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైయ్యారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని కలెక్టర్ కార్యాయలంలో అదనపు కలెక్టర్ వెంకన్న సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

కన్నాయిగూడెంనకు చెందిన..

కన్నాయిగూడెం: మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు నర్సింహారావు, జీ.రాణి, సారంగపాణి, రాజేంద్రవారిలతో పాటు బుట్టాయిగూడెంలోని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ అశ్వినికి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అవార్డులు అందజేసి సన్మానించారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు కోకిల శ్రీరంగం ఆధ్వర్యంలో మండలంలోని 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుర్ర రజిత, జెడ్పీటీసీ గై రుద్రమదేవి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ఉన్నతస్థాయికి చేర్చేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడబోయిన అశోక్, జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు జనగాం బాబురావు, పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, నాయకులు ఆడిచెర్ల రాజయ్య, బండి ప్రవీణ్, ఆకుల తిరుపతి, నూను ప్రవీణ్, ఓదేల వేణుగోపాల్, బండి సురేష్, పెండ్యాల సలేంద్రం, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులే కీలకం

● ఐటీడీఏ పీఓ అంకిత్



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పీఓ అంకిత్

ఏటూరునాగారం : విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులే కీలకమని ఐటీడీఏ పీఓ అంకిత్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పీఓ అంకిత్ మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటోలను బహూకరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని చెప్పారు. విద్యాలయాలను ప్రయోగశాలలుగా తీర్చిదిద్ది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఘనత ఉపాధ్యాయుల సొంతమన్నారు. విద్యార్థులకు స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా ఉంటూ విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే మెరుగైన సమాజ నిర్మానానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పోచం, డిప్యూటీ డీఈఓ సారయ్య, ఏసీఎంఓ కోడి రవీందర్, ఏఏసీఎంఓ వాగ్య, జీసీడీఓ సుగుణ, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రశంస పత్రాలు అందజేత

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎంగా పని చేస్తున్న పద్మ, డ్రాయింగ్ టీచర్ రవీందర్, గిరిజన బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు సిద్ధబోయిన జ్యోతి ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీఓ అంకిత్, డీడీ పోచం చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.



ప్రశంస పత్రం అందుకుంటున్న హెచ్ఎం పద్మ

గణిత ఉపాధ్యాయుడికి సన్మానం

ములుగు రూరల్ : గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో గణిత శాస్త్రంలో వంద శాతం ఫలితాలను సాధించడంతోపాటు వెనుకబడిన విద్యుర్థులకు గణిత ఉపాధ్యాయుడు యాప సమ్మయ్య ప్రత్యేక తరగతులు నిర్వహించాడు. దీంతో సమ్మయ్యను ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీఓ అంకిత్ అభినందించి ప్రసంశ పత్రాన్ని అందజేశారు.



ప్రసంశ పత్రం అందుకుంటున్న యాప సమ్మయ్య

గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి



మాట్లాడుతున్న ప్రభాకర్

కన్నాయిగూడెం : మండలంలోని సర్వాయి గ్రామ పంచాయతీలో ఉన్న చిట్యాల, భూపతిపురం గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఉన్నతీకరించి ప్రకటించాలని పేసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు.సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను సర్వాయి గ్రామ పంచాయతీలో కలపడంతో పాలనలో సమస్యలు తలెత్తడంతోపాటు పేదలకు సంక్షేమ పథకాల అమలు కావడం లేదన్నారు. భూపతిపురంలో 105, చిట్యాలలో 129 కుటుంబాలుండగా రెండు గ్రామాల్లోనూ 500లకుపైగా జనాభా ఉన్నట్లు తెలిపారు. వాటిని నూతన పంచాయతీలుగా ఉన్నతీకరించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉందన్నారు. ఈ క్రమంలోనే గ్రామ సభ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు చెప్పారు. సమావేశంలో సర్పంచ్ శారద, చిరంజీవి, ఎంపీటీసీ నర్సక్క, ఎంపీడీఓ ఫనిచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

కన్నాయిగూడెం : మండలంలోని గూర్రేవుల గ్రామ సర్పంచ్ పూజరి లలిత, మాజీ ఉపసర్పంచ్ పూజరి వెంకన్న బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారితోపాటు సర్పంచ్ భర్త శ్రీనివాస్‌లకు ములుగు ఎమెల్యే సీతక్క సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కొన్నేళ్లుగా బీఆర్ఎస్‌లో ఉన్న సర్పంచ్, తదితరులు సరైన ప్రాధాన్యం లభించకపోవడంతో పార్టీ మారినట్లు తెలిపారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అఫ్సర్ పాషా, ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

విద్యార్థులకు ప్రోత్సాహకం



చెక్కు అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ సునీల్

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్థానిక బ్రాంచ్ అధ్వర్యంలో రూ.22,500 ప్రోత్సాహక చెక్కును అధికారులు అందజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కెనరా విద్యా జ్యోతి పథకం కింద బ్యాంక్ మేనేజర్ లకావత్ సునీత్ చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, బ్యాంక్ సిబ్బంది అజ్మీరా నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

వెంకటాపురం(కె): మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ.. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏఐటీయుసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. సంవత్సరం కిందట మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచుతూ ప్రభుత్వం జీఓ నం.8 విడుదల చేసిందని అన్నారు. జీఓను విడుదల చేసిన ప్రభుత్వం నేటి వరకు పెంచిన వేతనాలను చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చెల్లించాలని లేని పక్షలంలో ఈ నెల 20నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లమ్మ, సమ్మక్క, తిరుపతమ్మ, సరోజిని, రాజమ్మ, అనసూర్య, కట్ల రాజు, కృష్ణ కుమారి, సదాలు తదితరులు ఉన్నారు.

బ్రిడ్జికి ఇరువైపులా రేడియం స్టిక్కర్స్



ఏటూరునాగారం: ఏటూరునాగారం నుంచి మంగపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో ఉన్న జీడివాగు బ్రిడ్జి వద్ద రేలింగ్స్‌కు సీఐ రాజు మంగళవారం రేడియం స్టిక్కర్లను అంటించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఈ చర్యలు చేప్టటామన్నారు. వాహనాల లైటింగ్స్‌కు రోడ్డుకు ఇరువైపులా హద్దులు కనిపించే విధంగా రేడియం రిప్లెక్స్ వస్తుందన్నారు. వాహనదారులు రాత్రి వేళలో జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు.